Regd. No. H. 18.  ఏడిప్రతి 30 పైసలు  శుక్రవారం 29-9-72

"ఆల్‌విటాల్"
నరముల పటుత్వము, రక్తవృద్ధి, వీర్యశక్తి కలిగించు నూతన టానిక్కు నొసంగును.
220 మి. లీ. రూ. 5-90 లు
450 మి. లీ. రూ. 10-90 లు
అన్ని మందుల షాపులలోను దొరకును.
కోరినవారికి కేటలాగు ఉచితం.
వి. యస్. ఫార్మా,
రాయాజీవీధి - నెల్లూరు.


# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44  సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి  సంచిక 39


30-9-72 శనివారం నుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
BANDOLERO
బెండోలెరో
జేమ్సుస్టువర్ట్, డీన్‌మార్టిన్
నటించిన అకాడమి అవార్డుచిత్రం
కలర్

ఒక సమీర సమీక్ష

# సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి పి. వి. ప్రజలకు చేరువయ్యాడు!



మా హైదరాబాదు విలేఖరి

శ్రీ పి. వి. నరసింహారావు ముఖ్య మంత్రయి రేపు 30తేదీకి ఒక సంవత్సరం అవుతుంది. ముఖ్యమంత్రిగా శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామా చేసిన తర్వాత 20 దినాల్లో రాజకీయాల్లో మార్పులు కొంతరగా దొంతర్లుగా వచ్చి పడ్డాయి. అంత వరకూ దూరంగా, ప్రతిపక్షంగా వ్యవహరిస్తూవచ్చిన కొందరు కాంగ్రెసు వాదులు తమ వేర్పాటు ధోరణిని ప్రధాన మంత్రి చేతులలో భద్రపరిచి మళ్ళీ కాంగ్రెసులో చేరిపోయారు. అఖిలభారత కాంగ్రెసు సంఘం ప్రత్యేక 'శుద్ధి కార్యక్రమం'లో వారిని మతంలో కలుపుకున్నది.

కాంగ్రెసు అధిష్టానవర్గం పి. వి. ని నాయకత్వ అభ్యర్థిగా ఎన్నుకోవడానికి కారణాలు ఎందరో ఎన్నో చెప్తారు. కేవలం ఆయన పార్టీనాయకుడు కావడానికి లక్షణాలను చాలా కలిగివున్నాడు. కవి, రచయిత, బహుభాషావేత్త, మేధావి-యిలా ఎన్నోవున్నాయి. పది సంవత్సరాల పార్లమెంటరీ కార్యక్రమాల అనుభవం అదనంగావున్నది. కాని-అర్హతల వల్లనే ఆయన ముఖ్యమంత్రి అయినాడంటే, దేశంలో ఇటువంటివారు - హెచ్చుగానో, తక్కువగానో ఆ లక్షణాలుగల వ్యక్తులు దొరక్క కాదు.

బ్రహ్మానందరెడ్డికి వారసుని ఎన్నుకోవడంలో హైకమాండు బహుముఖప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుంది. మొట్టమొదటిది-రాష్ట్ర సమైక్యత, పెద్దమనుష్యుల ఒప్పందం సాధ్యమయినంతవరకు అమలు చేయడం. రెండోది కొత్త నాయకత్వాన్ని వీలైంతవరకు దేశమంతటా సృష్టించడం. ముఖ్యమయిన యీ రెండు ప్రయోజనాలకు సాధన వస్తువుగా పి.వి.ని ఎన్నుకున్నారు; రెంటిని కూడా తొలిమెట్టుగా సాధించారు.

ప్రజాస్వామ్యంలో ఎవరూ నాయకులుగా పుట్టరు; నాయకత్వం వారసత్వంగా పొందరు. రాష్ట్రంగాని, జాతిగాని ఎదుర్కొంటున్న ఒక ప్రత్యేక పరిస్థితిని సవరించడానికి, అభివృద్ధిపరిచి మంచిని గట్టిపరచడానికి ఒక్కొక్కరు నాయకులవుతుంటారు. పి. వి. కి రాష్ట్ర నాయకత్వం లభించింది ఆ విధంగానే. నాయకుడుగా రాష్ట్రంలో రాజకీయ సుడిగుండాల మెళకువలు తెలిసి పెనుగాలికి తట్టుకున్న బ్రహ్మానందరెడ్డి ఏ విధంగా రాష్ట్రానికి నాయకుడు అయ్యాడో, తద్వ్యతిరేక పరిస్థితిని సరిదిద్దడానికి పి. వి. కి నాయకత్వం లభ్యమయింది. నిన్న సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి వైదొలగినట్టే రేపు పి.వి. కూడా వెళ్ళిపోవచ్చు. ఈ గోడమీద వ్రాత ప్రజాస్వామికంలో ప్రతినాయకుడు గుర్తుంచుకొనేవుంటాడు. పరతత్వ చింతనాపరుడయిన పి.వి. మాత్రం దీనికి ఏవిధంగా మినహాయింపవుతాడు?

కాని యీ సంవత్సరంలో పి. వి. హయాంలో రాష్ట్రసమైక్యతకు సుస్థిరత్వం ఏర్పడింది. ఆయన నాయకత్వానికి మొట్టమొదటి విజయం అది. తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలను వేరుచేసి మాట్లాడే మహానీయులు లేకనికాదు. కాని వారి గొంతుల నుండి మాట పెకిలి రావడంలేదు; వచ్చినా ఎవరూ చెవిని పెట్టడంలేదు. పి. వి. ని నూతన నాయకునిగా ఎన్నుకున్న వెంటనే 'తెలంగాణా ప్రతినిధి ముఖ్యమంత్రి కావడం పట్ల హర్షం' ప్రకటించారు కొందరు. కాని తెలంగాణా పట్ల స్వకీయతను కలిగినా, తాను విశాలాంధ్ర ప్రజలకు, నాలుగున్నర కోట్ల తెలుగు జనానికి చెందిన వాడినని పి. వి. జవాబు. అక్కడనుండి నిర్విరామంగా రాష్ట్ర సమైక్యతను పోషించడమే తన కర్తవ్యంగా ప్రతి ప్లాట్‌ఫారంనుండి ఉద్ఘోషించాడు. ఆయన దృష్టిలో తెలంగాణా అభివృద్ధికి, రాష్ట్ర సమైక్యతకు విరోధభావంలేదు. [illegible] మొదటిసారిగా బూర్గుల రామకృష్ణరావు, స్వామిరామానందతీర్థల తర్వాత [illegible], తెలంగాణా ముఖ్యమంత్రిగా [illegible] సమైక్యతకు సుస్థిరత్వం ప్రకటించిన ఖ్యాతి పి. వి. కే దక్కింది. పెద్దమనుష్యుల ఒప్పందం భ్రష్టీకరణ జరిగింది.

రాష్ట్ర ప్రజలపట్ల తన ధర్మముతో పాటు ప్రధాని ఇందిరాగాంధి జాతీయ స్థాయిలో పెడుతున్న ఒరవడిని అనుసరించడంలో కూడా పి. వి. కృతకృత్యుడయ్యాడు. కోరకుండా వచ్చినా తన ముఖ్యమంత్రిత్వంలో రాష్ట్రానికి ఒక ఐక్యనాయకత్వం కల్పించి సంకల్ప సిద్ధుడయ్యాడు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన నాటినుండి ముఖ్యంగా రాష్ట్ర రాజకీయాలలో కులము, ప్రాంతము ప్రాతిపదికగా పెద్ద 'నాగార్జునసాగర్'లు ఏర్పడ్డాయి. అనాటి శాసనసభ్యులు ఏదో ఒక 'సాగర్' క్రింద మడిపొలాలే. ఎవరిని కాదనగలిగేది లేకపోయినా నైపుణ్యంగా యీ మహా జలాశయాలను అన్నిటిని ఏకం చేయాలని కృషి ప్రారంభించాడు కొత్త ముఖ్యమంత్రి నిజంగా సవ్యసాచి అయాడు.

—తరువాత 7 వ పేజీలో

ఫోన్ 922.

శ్రీ రామకృష్ణ యాత్రాస్పెషల్ సర్వీసు

7/21 గోపురంవీధి, రంగనాయకులపేట, నెల్లూరు

రామేశ్వరంతో సంపూర్ణ దక్షిణదేశయాత్ర

మైసూరు దశరా మహోత్సవములకు స్పెషల్ ప్రోగ్రాం

22 రోజులు ఎయిర్‌ల్యాండు డీలక్సు బస్సు, 2 పూటల భోజనంతో సీటు 1-కి రూ. 220-00, 18 రోజులు ఆర్డనరిబస్ భోజనం లేకుండా సీటు 1-కి రూ. 110 లు మాత్రమే.

11-10-72 బుధవారము పంచమి అనూరాధ శుభముహూర్తమున మా స్పెషల్‌బస్సులు నెల్లూరునుండి బయలుదేరును.

మా స్పెషల్ 73 సం. జనవరి, ఫిబ్రవరినెలలో సిలోన్‌యాత్రకు బయలుదేరును.

వివరములకు పై అడ్రసువారితో సంప్రదించండి.

కె. జి. కృష్ణమూర్తి, ఆర్గనైజరు.

నెల్లూరు పురజనులకు చక్కని సదవకాశము

స్పెషల్ పార్లే సోడా

సేవించి హాయిగా ఆనందించండి

డజను 1-కి రూ. 1-20 లు మాత్రమే
రిటైల్ సోడా 1-కి 0.15 పైసలు

నెల్లూరుటౌనులో మాత్రమే.

వివరములకు:
విజయవాడ బాట్లింగ్ కంపెని లిమిటెడ్,
ఫోన్. 811 PP.

గోల్డుస్పాటు డిపో
ఎ. సి. బిల్డింగ్సు - నెల్లూరు.

MIX YOUR DRINK WITH SPECIAL
PARLE'S SODA

# హైదరాబాదు లేఖ

(మొదటి పేజీ కొరవ)

మొదటి మంత్రివర్గ నిర్మాణంలో దృఢమైన నిర్ణయాన్ని ప్రకటించింది. ఆనాడు తాను నిలవదొక్కుకోవడానికి ఎందరి చేతుల్లో దాసోహం అనవల్సివచ్చింది. అందుకనే మంత్రుల నియామకం దశలువారిగా జరిగింది. అయినా వ్యక్తిత్వాన్ని పోగొట్టుకోకుండా ధైర్యంగా తనకు కావాలనుకున్న వాళ్ళను మంత్రులనుగా వేసుకున్నాడు; ఏ కారణాల చేతనయినా వదిలివేయాలనుకున్న వాళ్ళను వదిలివేశాడు. పాత బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలోగల జె. వి. నరసింగరావు, తిమ్మారెడ్డి, విజయభాస్కర రెడ్డి, డాక్టర్ లక్ష్మీనరసయ్య, నారపరెడ్డి, టి. సంజీవరెడ్డి మొదలయిన హేమాహేమీలను వదిలేస్తే మంత్రివర్గం ఎన్నాళ్ళు నిలుస్తుంది లే అనుకున్నవాళ్ళున్నారు. నా అంగీకారం లేకుండా నే చెప్పినవారందరికీ మంత్రిత్వాలు ఇవ్వకపోతే అమృతరెడ్డి, మాణిక్యరావు మాత్రం ఎట్లా పదవీస్వీకారానికి అంగీకరిస్తారు అని డాక్టరు చెన్నారెడ్డి హుంకరిస్తే, పి. వి. వేసిన మంత్రం ఏమిటో తెలియదుగాని మర్నాడే వాళ్ళిద్దరూ ప్రమాణస్వీకారానికి హాజరయారు. నాలుగు రోజుల తర్వాత డాక్టరుకు "బై, బై" కూడా చెప్పి, పి. వి. రైలుకు పెద్దెలుగా మారారు.

అంతవరకూ కొత్తగా ఎన్నుకున్న వ్యక్తులను పి.వి.కి కూడా కాంగ్రెసు గోష్టిలలోనే బహిరంగ పరిచయసంబంధం తప్ప వేరొక సంబంధంలేదు. బి. వి. సుబ్బారెడ్డి, చొక్కారావు మొదలయిన అయిదు ఆరుగురు మంత్రులను పైవారి ప్రోత్సాహంతోనే మంత్రులుగా వేసుకున్నది నిర్వివాదం. ఏది ఏమయితేనే--విభేదాలు, విమర్శలు, వాదనలమధ్య-ఎన్నికల్లో కాంగ్రెసు అఖండ విజయంతో పి.వి. పరిస్థితి మెరుగయింది ఈ రాష్ట్రంలో కాంగ్రెసు దెబ్బతిన బోతోంది అనేవారి గొంతుకలు వసలేని ప్రతిధ్వనులుగా మిగిలాయి.

ఎన్నికల తర్వాత మళ్ళీ మంత్రివర్గ నిర్మాణంలో పి. వి. దృఢనిశ్చయం బాగా ప్రస్ఫుటమైంది కొత్తవాళ్ళకు స్థానం ఇవ్వడంలోగాని పాతవాళ్ళను వదిలివేయడంలోగాని ఆయన నాయకత్వంలో అధిష్టాన వర్గం విశ్వాసం పూర్తిగా వున్నట్లు రుజువయింది. అందుకే బలహీనమైన ప్రతిపక్షాలు దీర్ఘంగా సాగినా అసెంబ్లీ సమావేశాల్లో చేసిన అసమంజసమైన విమర్శనలను ఆయన పట్టించుకోలేదు.

నిర్మాణాత్మకంగా దేశమంతటికి ఆదర్శప్రాయమైన భూసంస్కరణల బిల్లు తయారుచేయడంలో ఆయన కార్యదక్షత చూపించారు.

ఎన్నికల గెలుపుతో రాష్ట్ర నాయకత్వ స్థాయిని సుస్థిరం చేసుకున్న పి. వి. భూసంస్కరణలు కాకుండా, పురాతనమతతత్వ దురహంకార శక్తులతో దీక్షగా పోరాడుతూ ప్రజలకు చాలా చేరువైనారు; ప్రజానాయకుడుగా రూపొందారు. దానికితోడు ఇదివరకటి పాతకాపులైన శాసనసభ్యులు లేకపోవడం, బలహీన వర్గాల ప్రతినిధుల సంఖ్య శాసనసభలో పెరగడం వల్ల ఆయన బలం కూడా పెరిగాడు.

ఇన్నాళ్ళకు తెలంగాణా ప్రాంతానికి చెందిన కాంగ్రెసు వాది ఇరుప్రాంతాలకు సర్వ నాయకుడయ్యే అవకాశం పి. వి. ద్వారా లభించి ఆ అవకాశం సద్వినియోగం అయింది ఈ నాడు ఆయన స్థాయి నాయకుడు రాష్ట్రంలో లేడంటే అతిశయోక్తి కాదు పదవి ఆధారంతో ప్రాపకం లభించినా ఈ నాడు ఆ నాయకత్వ స్థాయికి కారణం పి. వి. ప్రతిభావ్యుత్పత్తులు.


కాని ఇంతటి జ్యోతికి నీడలు లేక ఎలాగ వుంటాయి? అంతచక్కని గులాబికి కూడా ముళ్ళు తప్పవుకదా! బలంపెరిగినా అంతస్తు పెరిగినా పి. వి. నాయకత్వం తామరాకుపై నీటిబొట్టు చందంగానేవుంది. 220 మంది కాంగ్రెసు శాసనసభ్యులు మా ముఖ్యమంత్రి అని కీర్తిస్తున్నా, 'నేను పి.వి. తోనే' అనుకొనే అనుచరవర్గం ఏర్పడలేదు అటువంటి అనుకరణీయుల్ని కట్టుకోవడంలోను ఎన్ని అవాంతరాలువచ్చినా నిలబడే కోటలు కట్టుకోవడంలోను భేదం వుంది. ఈ నాడు పి.వి. వుంటున్నది పేకమేడలో; ఇది కంచుకోటకాకపోతే-ఆయన మాట ఎలాగున్నా-రాష్ట్రానికి మళ్ళీ ప్రళయం తప్పదు; వందిమాగధులు రాజకీయ కల్లోలం కల్పించగలరు.

ఇంకొక మైనస్-పాయింట్ పి. వి. లో నిర్ణయశక్తివున్నా పరిస్థితులు విషమించే వరకు, తుదిక్షణంవరకు వాయిదావేస్తా వుండడం. జవహర్‌లాల్‌ను భారత రాజకీయాల్లో హేమ్లెట్‌తో పోలుస్తుంటారు. ఎందుకంటే నెహ్రూ మేధావి, ప్రజారంజకుడు, గొప్ప ప్రజాస్వామికవాది, భావనాశక్తిగలవాడు. అయితేనేం-ఏ స్థిరమయిన నిర్ణయం తీసుకోవల్సినా ప్రదక్షిణలు అయ్యేవాడు. గత ఏడాది రాష్ట్ర రాజకీయాల చరిత్రచూస్తే సరిగ్గా నిర్ణయించేసే సమయాన్ని పి. వి. కూడా వాయిదా వేస్తున్నట్లుగానే కనపడుతుంది. ఈ హేమ్లెట్ మనస్తత్వం ఆయన యీ నాడు చేరుకుంటున్న రాజకీయ అంతస్థుల పునాదులనే బలహీనపరుస్తుంది.


అందుకనే పి. వి. ఎన్నాళ్ళు ముఖ్యమంత్రిగా వుంటాడని ఎందరో అడుగుతుంటారు. తాత్వికుడుగా, రాజకీయ విజ్ఞుడుగా ఆయనచెప్పే సమాధానం 'ప్రధాని ఇందిర ఎన్నాళ్లు ఉండమంటే అన్నాళ్ళు' ఇది కొంతవరకు నిజమే అయినా పూర్తి వాస్తవం మాత్రంకాదు. లౌకికం లేని కారణంవల్లకవ్వ, మరొకలాగ అయితే తప్ప 'మళ్ళీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే వరకు' అని నిశ్చయంగా చెప్పవచ్చును. ఈనాటి రాజకీయ పరిస్థితులు అవి; ఈ వాతావరణం అర్థం చేసుకోనేవారికి గాలివాన సూచనలు ఎక్కడా కనపడలేదు.

ఈనాటి వరకు గత ఏటిలో రాష్ట్ర అధినేతగా పి. వి. పెరుగుదల చూస్తే వచ్చే రెండు మూడేళ్ళలోనూ ఆయన నాయకత్వస్థాయి తప్పక ఎన్నోరెట్లు పెరుగుతుంది; ఆయన పోవాలి అనుకునే వారందరూ హతాశులుకావల్సి వుంటుంది

—



ఏ. సి. సుబ్బారెడ్డి స్టేడియం వలకంముందు: కుడివైపు ముఖ్యమంత్రి, కలెక్టరు, ఆనం చక్రపాణిరెడ్డి; ఎడమవైపు-టి. వ. చేర్మన్ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి.



ఉదయగిరి జూనియర్ కాలేజి ప్రారంభోత్సవ సభలో వుపన్యసిస్తున్న ముఖ్యమంత్రి. వేదికమీద ఎడమనుండి-కాలేజిదాత ఆల్తూరు రామిరెడ్డి, ఎం. ఎల్. ఎ. చెంచురామయ్య, సభాధ్యక్షులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి.

(6 వ పేజీ కొరవ)

కావ్యరైతుసభ శ్రీ రేబాల దశరథరామరెడ్డి అధ్యక్షతన జరిగింది. డి. ఆర్, కొండపనాయుడు, తోట రామమూర్తి వగైరాలు కావలికావ్య అవశ్యకతను వివరించితా, కె. ఎల్ రావు ముఖ్యమంత్రి జరిగేవరకు మంత్రి లేకుండా సాహసించి కానేమి చెప్పలేనని తెలియజేశారు.

కార్పొరేషన్ రీడింగురూములో కావలి న్యాయవాది శ్రీ దేశభట్ల రంగయ్య గారి పటాన్ని కె. ఎల్. రావు ఆవిష్కరించారు.

## నీటిమట్టం

| సంగం ఆనకట్ట | మట్టం |
|---|---|
| నెల్లూరు ఆనకట్టక్రింద | 1. 6 అ. |
| కలిగిరి రిజర్వాయరు | 13 6 అ. |
| సర్వేపల్లి రిజర్వాయరు | 2. 1 అ. |
| నెల్లూరు చెరువు | 11 0 అ. |

## నెల్లూరు బజారు

| | |
|---|---|
| మొలగొలుకులు పుట్టి 1-వ | 750-00 |
| దొంగసంబర్లు ,, | 665-00 |

—

PHONE: 1039

# విజయదశమి-దీపావళి

# 20% తగ్గింపు

1-10-72 నుండి 5-11-72 వరకు

బొంబే డైయింగ్ షో రూమ్,

నెల్లూరు.

# డి. సి. యం. చీరలు

మీ అలంకారానికి అనుగుణంగా
ఆకర్షణీయమైన డిజైన్లలో

ప్రింటెడ్ రూబియా, ఫుల్‌వాయిల్, హాఫ్‌వాయిల్
మరెన్నోరకాల చీరెలు వచ్చియున్నవి.

మిల్లువారు నిర్ణయించిన ధరలకే లభించగలవు

ఒక్కసారి మా షోరూమును దర్శించండి
అన్నివిధాల సాటిలేనివని ఋజువుకాగలవు.

# డి. సి. యం. షో రూమ్

ట్రంకురోడ్డు :—: నెల్లూరు

